


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 14 | నవంబర్ | 2025 | పేజీలు: 08


# పేదల సంక్షేమమే ధ్యేయం

**రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**మంగాపురం తండా అభివృద్ధికి రూ.7.65 కోట్లు మంజూరు**

**బుద్దారం గ్రామాభివృద్ధికి రూ.12.24 కోట్లు మంజూరు**



ఖమ్మం/అక్షిత బ్యూరో : రాష్ట్రంలో నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించి మంగాపురం తండ గ్రామంలో 30 లక్షలతో బుద్దారం గ్రామంలో 15 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మంగాపురం గ్రామంలో 30 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన చేసుకున్నామని గత 20 నెలల కాలంలో 57 లక్షలతో మంగాపురం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని మంత్రి తెలిపారు.మంగాపురం నుంచి నాచేపల్లి వరకు 4 కోట్ల 50 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని రావిగూడెం నుండి మంగాపురం తండా వరకు 2 కోట్ల 22 లక్షలతో బీటీ రోడ్డు పనులు పూర్తి చేసామని అన్నారు. గ్రామంలో 7 లక్షల రూపాయలతో అంగన్వాడి భవనం నిర్మించామని 22 నెలల కాలంలో మంగాపురం తండా అభివృద్ధికి 7 కోట్ల 65 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు.బుద్ధారం గ్రామంలో 26 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించామని నేలకొండపల్లి గంద్రాయి బీటీ రోడ్డు పైన 7 కోట్ల రూపాయ లతో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసామని మంత్రి తెలిపారు. బుద్ధారం గ్రామానికి గత 22 నెలల కాలంలో 12 కోట్ల 24 లక్షల

..మిగతా 2లో

# చిరకాల వాంఛ నెరవేరిన వేళ

**ఎయిర్ పోర్టు స్థల విస్తరణ పరిశీలించిన వరంగల్ ఎంపీ**

**ఎయిర్ పోర్టు పనుల్లో జాప్యం వద్దు**

**చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలి**



**వరంగల్, అక్షిత బ్యూరో :** ఓరుగల్లు ప్రజల విమానాశ్రయం కల త్వరలోనే నెరవేరబోతోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ సత్య శారద, ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులతో కలసి మామునూర్ ఎయిర్ పోర్టు స్థల విస్తరణ పనులు పరిశీలించారు. నక్కల పల్లి చెరువు, గాడిపల్లి చెరువులతో పాటు ఎయిర్ పోర్ట్ కు వెళ్ళే రోడ్లను సందర్శించి పరిశీలించారు. మామునూరు ఎయిర్పోర్ట్ పనుల్లో ఎక్కడ జాప్యం లేకుండా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు. అనంతరం అధికారులు మ్యాప్ ద్వారా స్థల విస్తరణ పనులను ఎంపీకి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో విమనాశ్రయం పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మామునూరులో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు ప్రణాళిక రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. ప్రయాణికుల సేవలతో పాటు కార్గో సేవలను సైతం అందించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్‌ను

..మిగతా 2లో



# విలువలే.. జీవితానికి మెట్లు

**పిల్లల పెంపకంలో అలసత్వం వద్దు**

**చిన్నప్పటి నుంచే నడకతో పాటు నడవడిక నేర్పాలి**

**అస్తమానం చదువంటే మానసిక సమస్యలు**

**అతి గారాబంతో అనర్థాలే**

**హాస్టల్‌లో పెరుగుతున్న బాల్యం**

**నేడు బాలల దినోత్సవం**

2

# సజావుగా పత్తి కొనుగోళ్లు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో గల సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా పత్తి కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం ఆమె నారాయణపేట

..మిగతా 2లో



# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు ఖరీఫ్ 2025-26 వరి ధాన్యం కొనుగోళ్లపై గురువారం కలెక్టర్ కార్యాలయం అదనపు కలెక్టర్ ఛాంబర్ నుండి డి.ఆర్.డి. ఏ ఏ.పిఎం లు, సి.సి.లు

..మిగతా 2లో

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## చిరకాల వాంఛ నెరవేరిన వేళ



**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్ర రెండో రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పక్కనే ఉన్నందున ఎయిర్ పోర్ట్ సర్వీసులు ప్రారంభమైతే వరంగల్ ప్రగతి లో దూసుకుపోతుందన్నారు. ఈ పర్యటనలో కిలో వరంగల్ తైసిల్దార్ మొహమ్మద్ ఇక్బాల్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ధ్యేయం



**మొదటి పేజీ తరువాయి...**

రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తి చేసామని రైతన్నలకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ రైతు భరోసా క్రింద 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు రేషన్ లో సన్న బియ్యం సరఫరా నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం పేదలకు సొంతింటి కార్యక్రమం విస్మరిస్తే ప్రజా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని అర్హులైన ప్రతి ఒక్కరికి రాబోయే రోజులలో 3 విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.

## సజావుగా పత్తి కొనుగోళ్లు చేపట్టాలి



**మొదటి పేజీ తరువాయి...**

మండలం లింగంపల్లి గ్రామ సమీపంలో గల భాగ్య లక్ష్మి కాటన్ మిల్ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన పత్తిని పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలో ఉన్న మౌలిక వసతి సదుపాయాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.

అమ్మకానికి తీసుకొచ్చిన పత్తి రైతుతో మాట్లాడి పత్తి ని మిల్ కు ఎలా తీసుకొచ్చారని ప్రశ్నించగా కపాస్ యాప్ ద్వారా స్లాట్ ను బుక్ చేసుకున్నానని,గురువారం స్లాట్ ఉండటంతో మిల్లుకు పత్తిని తీసుకుని వచ్చానని ఆ రైతు కలెక్టర్ కు తెలిపారు. రైతులకు ఇబ్బంది కాకుండా కొనుగోలు చేపట్టాలని, ప్రతిరోజు కొనుగోలు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని,రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేపట్టాలని యాజమాన్యానికి సూచించారు.అనంతరం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలోని కాంటాను, డంపింగ్ లను చూశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యాలయ కార్యదర్శి,సూపర్ వైజర్,సీ సీ ఐ అధికారులు, మిల్ యజమాని,రైతులు పాల్గొన్నారు.

# విలువలే.. జీవితానికి మెట్లు

**పిల్లల పెంపకంలో అలసత్వం వద్దు**

**చిన్నప్పటి నుంచే నడకతో పాటు నడవడిక నేర్పాలి**

**అస్తమానం చదువంటే మానసిక సమస్యలు**

**అతి గారాబంతో అనర్థాలే**

**హాస్టల్‌లో పెరుగుతున్న బాల్యం**

**నేడు బాలల దినోత్సవం**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** చిన్నప్పుడు నేర్పే విలువలే బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయి. సమాజంలో అత్యుత్తమ పౌరులుగా ఎదిగేందుకు దోహదపడతాయి. కాబట్టి పిల్లలకు నడకతో పాటు నడవడిక కూడా నేర్పించాల్సింది ఉంటుంది. మా వాడిని ఇంజనీర్ చేస్తాం.. మా పాపను డాక్టర్ చేస్తాం.. అంటూ అమ్మానాన్నలు కలలుకంటూ వారికోసం ఎంతైనా ఖర్చుపెట్టడానికి సిద్ధమవుతాడు కానీ విలువలు నేర్పించడం మర్చిపోతున్నారు. ప్రతి పిల్లవాడు విలువలతో పుట్టాడు. వాడికి మొదట బడి ఇల్లే... మొదటి గురువు తల్లిదండ్రులే, సంపాదనలో పడి పిల్లల సంరక్షణను పట్టించుకోకపోవడం.. అతి గారాబం చేయడం.. చదువు మార్కులు అంటూ వత్తిడి పెంచడం.. ఇవన్నీ పిల్లల భవిష్యత్తు కు చేటు చేస్తాయని తెలిసినా తల్లిదండ్రులలో మార్పు రావడం లేదు. మొక్కై వంగనిది మానై వంగునా అన్న సామెత అందరికీ తెలిసిందే, పిల్లల మంచి పౌరులుగా గుర్తింపు పొందాలంటే ప్రాథమిక దశ నుంచే విలువలు పాఠం బోధిస్తూ ఉన్నత భవిష్యత్తుకు బంగారు మెట్లు వేయాల్సిందే, శుక్రవారం నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా పిల్లల పెంపకంపై అక్షిత దినపత్రిక ప్రత్యేక కథనం...

పిల్లల పెంపకం ఓ కళ చిన్నప్పటి నుంచే నడకతో పాటు నడవడిక నేర్పాలంటే చెయ్యి అందుకోవాల్సిన దే, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. చదువు పేరుతో మూడేళ్ల కూడా నిండకముందే ప్లే స్కూల్ కు పంపి.. ఏడేళ్ల వయసు నుంచి హాస్టల్ లో చేర్చి తమ పిల్లలకు ఎంతో చేస్తున్నామంటూ తల్లిదండ్రులు భావిస్తున్నారు. మార్కులు, ర్యాంకులు, కోచింగులు అంటూ నిత్యం పుస్తకాల పురుగు గా మార్చుతున్నారే కానీ జీవితానికి అవసరమైన పాఠాలను అందించక పోతున్నారు. దీంతో పిల్లలు బంధాలు అనురాగాలు సామాజిక స్పృహకు దూరమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. కనీసం పదో తరగతి వరకు తల్లిదండ్రుల సంరక్షణలో పెంచడం మంచిదని మానసిక నిపుణుల అభిప్రాయం, పిల్లలకు మానవసంబంధాల పై తల్లిదండ్రులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

**తల్లిదండ్రులు పాటించాల్సినవి...**

చదువుతోపాటు క్రీడలకు సమయం కేటాయించాలి. శారీరకంగా మానసికంగా పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ఇది దోహదం చేస్తాయి. సమాజంలో మెలగాల్సిన తీరు వ్యక్తి గత విలువలు ఒత్తిడిని జయించడంపై అవగాహన కల్పించాలి.వ్యక్తిగత విద్యా ప్రణాళిక రూప కల్పనలో భాగస్వామ్యం అందించాలి. గ్రంథాలయం మ్యూజియం జంతుప్రదర్శనశాల విజ్ఞాన ప్రదేశాలలో పాటు విహారయాత్రలకు తీసుకెళ్లాలి.

మానవ విలువలను పెంపొందించే స్ఫూర్తిని రగిలించే పుస్తకాలు అందుబాటులో ఉంచి పుస్తకపఠనంపై ఆసక్తి పెంపొందించేలా కృషి చేయాలి. తోటి విద్యార్థులతో మన పిల్లలను పోల్చి తక్కువ చేసి మాట్లాడటం రాదు. విద్యార్థులు స్వయం నిర్ణయాలు తీసుకునేలా సహకరించాలి. లక్ష్యసాధన నైపుణ్యాలు సామాజిక అనుబంధాలు ఉద్యోగం స్వశక్తితో బతకడం ఆధ్యాత్మికతకు తోడ్పాటును అందించాలి.పిల్లల ఎదుట తల్లిదండ్రులు గొడవ పడరాదు అది పిల్లల మానసిక స్థైర్యాన్ని

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**

పౌర సరఫరాల శాఖ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో మొత్తం 190 పిపిసిల ద్వారా ధాన్యం కొనుగోలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పిపిసిల ప్రధాన ఉద్దేశ్యం రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు.ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం కనిపిస్తే, సంబంధిత కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, మానిటరింగ్ అధికారులు పై తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు తీసుకురాగానే, వారి వివరాలు వెంటనే ఓ.పి.ఎం.ఎస్ వ్యవస్థలో నమోదు చేయాలని సమాచారం ముఖ్యమంత్రి డ్యాష్‌బోర్డ్‌లో ప్రత్యక్షంగా కనిపిస్తుందని తెలిపారు. తేమ శాతం 17% లోపు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, ట్యాగ్ చేసిన మిల్లులకు మరియు పంపించాలని, అలాగే దానికి సంబంధించిన కొనుగోలు పత్రాన్ని సంబంధిత రైతుకు ఇవ్వాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు స్వయంగా మిల్లులకు వెళ్లరాదని స్పష్టం చేశారు.



అదేవిధంగా, ఆ రోజున కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను అదే రోజున ఓపిలో నమోదు చేసి, బిల్లులను పౌర సరఫరాల సంస్థ డిఎం కార్యాలయానికి పంపితే, రైతులకు మద్దతు ధర చెల్లింపులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు.కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు అన్ని రకాల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని మానిటరింగ్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ లు ఎవరైనా మోసం లేదా అవకతవకలకు పాల్పడితే, వారిని సస్పెండ్ చేయడమే కాకుండా ఆ కేంద్రాలను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చుతామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం నుండి జిల్లాలో ఇప్పటివరకు 347.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 32 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. మిగతా కేంద్రాలలో వచ్చే 2%-%3 రోజుల్లో కొనుగోళ్ళు ప్రారంభం కానున్నట్లు తెలిపారు క్షేత్ర స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ధాన్యం కొనుగోలు సమయంలో తలెత్తే అవరోధాలు, ఇబ్బందులను అధిగమిస్తూ, ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలు సంబంధిత ఇతర సమస్యలు ఉంటే పౌర సరఫరాల అధికారులను సంప్రదించాలని సూచించారు.సమావేశంలో డిఆర్ డిఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# బాల్య వివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమం..

**ఐసిడిఎస్ సూపర్ వైజర్ కోమల బాయి**

**శేరిలింగంపల్లి ఆదిత్య నగర్ సెక్టార్..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** పురాతన కాలం నుండి బాల్య వివాహం ఆచరించబడుతోంది, చిన్నపిల్లలు, టీనేజర్లు వారి శారీరక,మానసిక పరిపక్వతకు ముందే వివాహం చేసుకుంటారు. కొంతమంది తల్లిదండ్రులు బాల్య వివాహానికి అంగీకరించడానికి అనేక కారణాలు ఉన్నాయని ఐసిడిఎస్ సూపర్ వైజర్ కోమల బాయి శేరిలింగంపల్లి ఆదిత్య నగర్ సెక్టార్ తెలిపారు. మియాపూర్ డివిజన్ మక్తా మహబూబ్ పేట్ పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొన్ని కారణాలు ఆర్థిక అవసరం, వారి కుమార్తెలకు పురుషుల రక్షణ, పిల్లలను కనడం లేదా అణచివేసే సాంప్ర దాయ విలువలు, నిబంధనలు కావచ్చు. యునిసెఫ్ ప్రకారం, బాల్య వివాహం అనేది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అమ్మాయి లేదా అబ్బాయి వివాహంగా నిర్వచించబడింది. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు వివాహం చేసుకున్నట్లుగా భాగస్వామితో నివసించే అధికారిక వివాహాలు, అనధికారిక సంఘాలను సూచిస్తుంది. భారతదేశంలో, బాల్య వివాహ నిషేధ చట్టం, 2006 ప్రకారం.. ఒక పిల్లవాడిని "పురుషుడు ఇరవై ఒక్క సంవత్సరాలు పూర్తి చేయని వ్యక్తి.స్త్రీ పద్దెనిమిది సంవత్సరాలు పూర్తి చేయని వ్యక్తి"గా నిర్వచించారు. చట్టబద్ధమైన వయస్సు పరిమితి కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మధ్య జరిగే ఏదైనా వివాహం చెల్లదని, చెల్లదని కూడా ఈ చట్టం ప్రకటిస్తుంది. మైనర్ల మధ్య బాల్య వివాహాలను అనుమతించడం లేదా నిర్వహించడం లేదా పెద్దలతో మైనర్లను వివాహం చేసుకోవడం వంటి వివిధ నేరాలకు కూడా ఈ చట్టం శిక్షలను అందిస్తుంది. అయినప్పటికీ, దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు ఇప్పటికీ విస్తృతంగా ఉన్నాయి. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జారండ్, ఛత్తీస్ గఢ్, బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఐ సి డి ఎస్ ప్రాజెక్టు వంటి రాష్ట్రాలు ఇప్పటికీ మహిళల సగటు వివాహ వయస్సు చట్టబద్ధమైన పద్దెనిమిది కంటే తక్కువగా ఉన్నాయి. బాల్యవివాహాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు కూడా అధిక జనాభా కలిగి ఉన్నాయి. భారతదేశంలో బాల్యవివాహాలు జనాభా నియంత్రణకు తీవ్రమైన ప్రభావాలను కలిగి ఉన్నాయి. ఎందుకంటే కౌమారదశలో ఉన్న వధువులకు అధిక సంతానోత్పత్తి, అనేక అవాంఛిత గర్భాలు ఉండే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమం లోశేరిలింగంపల్లి ప్రాజెక్ట్ ఆదిత్య నగర్ సెక్టార్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ కోమల్ బాయ్, జెడ్ పి ఎచ్ ఎస్ ఏచ్ ఎం, శ్రీకాంత్, భాగ్య రేఖ, టీచర్స్, ఐ సి పి ఎస్ సరస్వతి, అశ్రీత ఎన్ జి ఓస్ శ్వేత, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

**గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి**



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :** మద్యం సేవించి వాహనాలు నడిపి జీవితాలు నాశనంచేసుకోవద్దని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి కోరారు. గురు వారం మద్యం సేవించి వాహనం నడిపిన వాహన దారులకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో వివిధ మండలా లకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మంది వాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన డ్రైవర్లపై 10 వేల జరిమానా కోర్టులో విధించడం జరుగుతుం దన్నారు. ఇంకా ఏదైనా ప్రమాదం జరిగితే కుటుం బానికి తీరని నష్టం జరుగుతుందని, మీరు మీ కుటుంబ సభ్యులు, భార్య, పిల్లలను దృష్టిలో ఉంచు కుని వాహనాలు నడపాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండవసారి దొరికితే 15 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ ను సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు.మైనర్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సైలెన్సర్ మార్పింగ్, ఎగుడు దిగుడు నెంబర్ ప్లేట్స్, డ్రైవింగ్ లైసెన్స్, మద్యం సేవించి వాహనాలు నడిపే వాటిపై ప్రతిరోజు ఎన్ఫోర్స్మెంట్ విధుల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాగృతి జనం బాటను జయప్రదం చేయండి

**తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి**

**డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లాలో జనం బాట ద్వారా ఈ నెల 23,24 వ కల్వకుంట్ల కవిత రాబోతున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో వారు కోరారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పాలనా గాలికి వదిలేసి రాష్ట్ర ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఎన్నికలే ఇంపార్టెంట్ అన్నట్టుగా జూబ్లీహిల్స్ కే పరిమితం అయ్యిందని, ప్రతిపక్షం కూడా అదే తంతు కొనసాగిస్తుంటే జాగృతి సంస్థ ఒక్కటే కవిత అక్క నాయకత్వంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారని అన్నారు, జాగృతికి రాజకీయ ప్రాతినిధ్యం లేకపోయినా ప్రజా ప్రతినిధ్యం వహిస్తున్న సంస్థ జాగృతి అని అన్నారు. నారాయణ పేట జిల్లా అధ్యక్షులు గావినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కవిత వనపర్తి జిల్లాల్లో ఉన్న అనేక సమస్యలను తెలుసుకుంటున్నారని ఏదుల ప్రాజెక్ట్ సందర్శించి ప్రజా సమస్యల సాధన దిశగా కవిత పర్యటన ఉంటుంది అని అన్నారు. ఈ సమావేశంలో జాగృతి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు వెంకట రమణ మూర్తి, జాగృతి సీనియర్ నాయకులు సురేందర్, పుల్లూరి శ్రీనివాస్ జాగృతి సీనియర్ నాయకులు పూర్ణ చందర్, అశోక్, జన్ను సంతోష్ కుమార్, కేశపాగ ఎల్లస్వామి, అరవింద్, దాసరి విజయ్ ,శాగంటి మనోహర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి

**ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలి.**



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు యూనివర్సిటీలలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ (పి.ఎస్.యు) రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు. తిరుమలగిరి మండల కేంద్రంలో పి.ఎస్. యు కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంతభవనం లేక వసతులు లేమితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల ప్రారంభమై రెండవ విద్యా సంవత్సరం ముగిసిపోతున్న నేటి వరకు భవన నిర్మాణానికి సంబంధించి చర్యలకు పూనుకోక పోవడమేంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాత్కాలిక భవనంలో కనీస వసతులు కూడ లేవన్నారు. సరిపడా తరగతి గదులు, మూత్రశాలలు, లైబ్రరీ ప్రయోగశాలలు లేక విద్యనభ్యసించ డానికి విద్యార్థులు పట్టణ ప్రాంతాలకు వెళ్లి ప్రైవేట్ కళాశాలలను ఆశ్రయిస్తున్నారు. తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి. ప్రస్తుతం ఉన్న కోర్సులతో పాటు వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టాలి. కళాశాలకు అనుబంధంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత హాస్టళ్ళు నిర్మించాలి. మూసి వేసిన బాలుర ఎస్సీ హాస్టల్ ను తిరిగి కొనసాగించాలి. స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు పాలిటెక్నిక్ కళాశాలను అప్గ్రేడ్ చేస్తూ ఇంజనీరింగ్ కళాశాల గా మార్చాలి. ప్రతి మండల కేంద్రానికి ఒక జూనియర్ కళాశాల నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి. కళాశాలల్లోనే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి. సంక్షేమ హాస్టళ్ళు, కేజీబీవీలు, గురుకులాల్లో పెండింగ్ లో ఉన్న మెస్ ఛార్జీలు, కళాశాల విద్యార్థులకు ఉపకార వేతనాలను తక్షణమే విడుదల చేయాలి . పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీల వరకు ఖాళీగా ఉన్న టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హరీష్, నవీన్, అజయ్, మదన్, మానస, వైష్ణవి, సంతోష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ప్రభుత్వంనుంచి మంజూరైనా లికళ్యాణ లక్ష్మి, షాదీ ముబారరక థకాల చెక్కులను లబ్ధిదారు లకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మొత్తం లబ్ధిదారులు 631 మంది దరఖాస్తు చేసుకోగ.మొత్తం విలువరూ. 6 కోట్ల 31 లక్షల 73 వేల 196.రూపాయలను చెక్కురూపంలో అందజేశారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాములు సిబ్బంది మైలార్దేవ్పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎన్ ధనుంజయ టి ప్రేమ్ గౌడ్ సరికొండ వెంకటేష్ లక్ష్మారెడ్డి ఖలీల్ శేఖర్ మదన్, ఎల్లప్ప,ప్రభాకర్ రెడ్డి, పలుగు చెరువు మహేష్,వర్రీ లలిత్,జాన్ పాల్,శ్రవణ్, శ్రీకాంత్ ముదిరాజ్, రాధా నహీం భాయ్ ఫైవ్ మతిన్ షౌకత్, కార్పొరేటర్లు స్థానిక నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## ప్రతిభకు గుర్తింపు సేవకు గౌరవం

### పోలీస్ ప్రతిభ సమాచారం చేరవేయడంలో పీఆర్ఓ కీలకం

### డీజీపీ చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకున్న పిఆర్వో రాజ గౌడ్

### అభినందించిన వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** హైదరాబాదులోని పేట్లబుర్జ్ సిటీ పోలీసు ట్రైనింగ్ సెంటర్ లోమూడు రోజులపాటు జరిగిన పీఆర్వోల శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, శిబిరంలో ప్రతిభ కనబర్చిన పీఆర్వోలను అభినందించి, ప్రశంస పత్రాలు అందజేశారు. వనపర్తి జిల్లా పీఆర్వో ఎస్. రాజ గౌడ్ అద్భుత ప్రతిభ కనబర్చినందుకు తెలంగాణ రాష్ట్ర డిజిపి శవధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నందున సందర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా పోలీస్ పిఆర్వో రాజా గౌడ్ ను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ... "పీఆర్వో ప్రజలతో పోలీసులను కలిపే వంతెనలు కావాలి. ప్రతి సంఘటనలో పోలీసుశాఖ యొక్క నిజమైన రూపాన్ని సమాజానికి చేర్చడం మీ ముఖ్యమైన బాధ్యత. మీ మాట, మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలని సమాచారం స్పష్టంగా, సమయానికి అందించడం ద్వారా పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరుగుతుందని ఈ సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ ఎంతో కీలకం" అని ఎస్పీ అన్నారు.

# సోలార్ మోడల్ విలేజ్‌గా నంచర్ల

### ప్రతిష్టాత్మకంగా పిఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన'



**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి :** సౌర విద్యుత్తును ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో వినియోగం అధికంగా ఉండే ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా.. పర్యావరణానికి హాని జరగకుండా.. బిల్లుల భారం నుంచి విముక్తి కలిగేలా.. సౌర విద్యు త్తును వినియోగంలోకి తెచ్చేందుకు కేంద్రం 'పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన'ను అమలులోకి తెచ్చింది. ఈ మేరకు జిల్లాకు ఒక గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి పథకం అమలు చేస్తారు. ఈ క్రమంలో మహబూబ్ నగర్ జిల్లాలో మహమ్మదాబాద్ మండలం లోని నంచర్ల గ్రామంను ఎంపిక చేశారు. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు ఎంపిక కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 5 వేల కంటే ఎక్కువ జనాభా కలిగిన గ్రామాల్లో అధిక సౌర విద్యు చ్ఛక్తి కలిగిన ఒక గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేస్తారు. జిల్లా మొత్తంలో 16 గ్రామాల్లో 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉంది. ఆరు నెలల కిందట జిల్లాస్థాయి కమిటీ ఈ గ్రామాల మధ్యపోటీ నిర్వహించింది.



ఇందులో నంచర్ల అత్యధిక సౌర విద్యుచ్ఛక్తి కలిగిన గ్రామంగా నిలిచింది. దీంతో నంచర్ల మోడల్ గ్రామంగా ఎంపికైనట్లు అధికారులు ప్రకటించారు.

**తగ్గనున్న బిల్లుల భారం..**

ఈ పథకం కింద గ్రామం లోని ప్రతి ప్రభుత్వ కార్యాలయ భవనంపై కేంద్ర ప్రభుత్వ నిధులతో సౌర విద్యుత్తు ప్లాంట్లు నిర్మిస్తారు.

ంతో కార్యా లయాలకు బిల్లుల భారం తగ్గడంతో పాటు అంతరాయం లేని సరఫరా జరుగుతుంది.

ప్రభుత్వ కార్యాలయాలపై సౌర పలకల ఏర్పాటుకు అనువైన భవనాల గుర్తింపు, పరిమాణాలు తదితర అంశాలపై అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేపట్టి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. త్వరలోనే ఈ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు రెడ్కో' మేనేజర్ కె.మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

## మర్రి చెట్టు ముత్యాలమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు

### గ్రామదేవతల ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలి



**కోదాడ అక్షిత ప్రతినిధి** కోదాడ పట్టణ పరిధిలోని కట్ట కొమ్ముగూడెం రోడ్డులో గల మర్రిచెట్టు ముత్యాలమ్మ తల్లి గుడిలో అన్నపూర్ణ నగర్ కాలనీ మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామదేవతలను పూజిస్తే సకాలంలో పాడి పంటలు పండి ప్రజలు సుఖంగా ఉంటారని ఎలాంటి వైరస్లు సోకకుండా ఆరోగ్యంగా జీవిస్తారని పూర్వీకుల ఆచారాల ప్రకారం ఈరోజు కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు అనంతరం మట్టి చెట్టు ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి దూపదీప నైవేద్యాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ నగర్ కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో అధికారులతో కార్పొరేటర్ పర్యటన



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శ్రీరామ్ నగర్ బస్తి సమస్యలు తెలుసుకునేందుకు నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి పనులను అధికారులతో కలసి పర్యటించారు. నూతనంగా ప్రారంభిస్తున్న సీసీ రోడ్డు పనులను తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులు, పార్టీ నాయకులు, బస్తీ వాసులతో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కాలనీ లో పరిసర ప్రాంతాల్లో సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో కొత్త సీసీ రోడ్డు పనులను ప్రారంభం అవుతున్నాయి అని కాలనీ వాసులకు తెలియజేశారు. అదే విధంగా ప్రజలకు అను నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పించడమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత లోపాలు లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటు లోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికీ తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లపుడు సిద్ధంగా ఉంటానన్ని బస్తీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, తలారి చిన్న, బబ్లూ, ప్రభుదాస్, రామ రావు, ఆదిముల శేఖర్, మధుసూదన్ రెడ్డి, మధుసూదన్, జి, శేఖర్ బాబు రావు, ఏల్వి రెడ్డి శ్రీనివాస్, భాను రెడ్డి దినకర్, పాండు రంగా రెడ్డి, జిహెచ్ఎంసి ఎస్ఎఫ్ఐ జవాన్ శేఖర్ సిబ్బంది బస్తీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బస్సులో దొరికిన బంగారు గొలుసు ను ప్రయాణికురాలుకు అందించిన ఖమ్మం డిపో కండక్టర్

### కండక్టర్ షేక్ జరీనాకు అభినందనలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం డిపోకు చెందిన బస్సు ఇల్లందు నుండి ఖమ్మం వస్తుండగా ఇల్లందు మండలం కొమరారం గ్రామానికి చెందిన జాటోత్ రాజకుమారి అనే ప్రయాణికురాలు పొరపాటున తన బ్యాగ్ నుండి బంగారు గొలుసు తో కూడిన చిన్న పర్సు పడిపోయిన విషయం గమనించకుండా హడావిడిగా ఖమ్మం లోని వైరారోడ్డులో బస్సు దిగి వెళ్లారు. బస్సులో పడి ఉన్న పర్సును గమనించిన బస్సు కండక్టర్ షేక్ జరీనా పర్సును తెరిచి చూసి అందులో ఉన్న బంగారు గొలుసు విషయం బస్సు స్టేషన్ మేనేజర్ సతీష్ కి తెలియజేసింది. ఈలోగా బంగారం పర్సు పోగొట్టుకున్న జాటోత్ రాజకుమారి తన భర్త తో కలిసి బస్టాండు కు వచ్చి తన ప్రయాణం వివరాలు బంగారం గొలుసు పర్సు పోయిన వివరాలు స్టేషన్ మేనేజరుకి తెలిపింది. ప్రయాణికురాలు చెప్పిన వివరాలు పరిశీలించి మూడు తులాల (30 గ్రాములు) బంగారు గొలుసును ప్రయాణికురాలికి స్టేషన్ మేనేజర్ సతీష్ సమక్షంలో కండక్టర్ షేక్ జరీనా చేత అందించడం జరిగింది. బస్సులో పొరపాటున పోగొట్టుకున్న తన బంగారు ఆభరణాన్ని ఏ విధమైన ప్రలోభానికి గురి కాకుండా భద్రపరిచి తమకు అప్పగించిన కండక్టర్ షేక్ జరీనా బస్సు డ్రైవర్ బి.వీరబాబులకు ప్రయాణికురాలు రాజకుమారి ఆమె భర్త మోతీలాల్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న తమ బంగారం తమకు కండక్టర్ అందించడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. భద్రతకు భరోసా కల్పించిన ఆర్టీసీ సంస్థ కు వారు ధన్యవాదాలు తెలిపారు. నిజాయితీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులందరికీ వారు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సిటీ బస్ స్టేషన్ మేనేజర్ సతీష్ కండక్టర్ షేక్ జరీనా డ్రైవర్ బి వీరబాబు కంట్రోలర్లు మాధవరావు సత్తిరెడ్డి పాల్గొన్నారు.

# జీవన నైపుణ్యాల వృద్ధికి

# స్ఫూర్తి కార్యక్రమం

## వరంగల్ జిల్లా కలెక్టర్



**వరంగల్, అక్షిత బ్యూరో:** విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల వృద్ధికి, మానసిక దృఢత్వాన్ని పెంపొంది ంచడానికే "స్ఫూర్తి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అభిప్రాయపడ్డారు.గురువారం వరంగల్ నగర పరిధి రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, జిల్లా పరిషత్తు సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి లతో కలసి హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వారు భవిష్యత్తులో ఏం కావాలనుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలన్నారు.

ఈ సందర్భంగా మానసిక దృఢత్వాన్ని కల్పించే మూడు వీడియోలను ప్రదర్శించి అందులో ఉన్న నీతిని కలెక్టర్ విద్యార్థుల నుండి రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు భయం వీడితే ఏదైనా సాధించగలరని జిల్లా స్థాయి లో పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నెలకొల్పే విధంగా ప్రేరణ కలిగిస్తున్నామని తెలిపారు. విద్యార్థులలో ధైర్యం లోపించడం వలన సరైన విద్యను అభ్యసించలేక పోతున్నారని, సమాజంలో జరుగుతున్న ప్రతి విషయం పట్ల ధైర్యం ప్రదర్శించినప్పుడే విద్యార్థుల్లో నిజమైన సృజనాత్మకత వెలుబడుతుందన్నారు. ఆరోగ్యకరమైన పిల్లలను నిర్మించడానికి, శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధిపై దృష్టి సారించి ఈరోజు స్ఫూర్తి కార్యక్రమం ద్వారా నేడు



దాదాపు 100 పాఠశాలల్లో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, విశ్రాంత ఉపాధ్యాయులు, వివిధ రంగాల నిష్ణాతులతో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలు, పోటీతత్వం, అడ్డంకులు, సవాళ్లు, సమయం స్ఫూర్తి, ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోవడం పై వివరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్వహిస్తున్న స్ఫూర్తి కార్యక్రమాన్ని త్వరలో ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలకు విస్తరిస్తామని అన్నారు. విద్యార్థి వారి నుండి భయాన్ని తొలగిస్తే వారు మరింత సృజనాత్మకంగా మరియు తెలివిగా తీర్చి దిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.అంతకుముందు ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్, ఫిర్యాదుల పెట్టెలో ఫిర్యాదులను, మధ్యాహ్న భోజనం, రాగి జావా నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే నేరుగా ఫిర్యాదుల పెట్టెలో వేయాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. మెనూ పాటిస్తూ నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించాల న్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయు రాలు వనజ, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు




**వరంగల్, అక్షిత బ్యూరో:** బుధవారం అర్ధరాత్రి ఆత్మకూరు మండలంలోని కొత్తగట్టు గ్రామ శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల సమాచారం ప్రకారం, పరకాల నుండి హనుమకొండకు వెళ్తున్న ఒక కారు అతివేగంగా వెళ్లి కొత్తగట్టు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రేగొండ మండలం రేపాకపల్లి గ్రామానికి చెందిన పర్సా సంపత్ (చంద్రయ్య) పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన బొంపల్లి కృష్ణ (సంపత్ రావు) అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న చింతపట్ల మురళీకృష్ణ (ఆత్మకూరు), పోతరాజు వెంకటేష్, రాజు (కామరెడ్డిపల్లి) తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎంజిఎం ఆస్పత్రికి తరలించగా, గాయాలైన వారికి చికిత్స అందిస్తున్నట్లు ఆత్మకూరు సిఐ సంతోష్ తెలిపారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ పేర్కొన్నారు.

# అధికారులతో సమీక్ష నిర్వహించి వీరభద్ర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు జరిపిన మంత్రి పొంగులేటి





**సత్తుపల్లి , అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్వగృహానికి సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రభుత్వ శాఖల అధికారులు హాజరవ్వగా మంత్రి తన స్వగృహంలో ఆరుబయట అరుగుపై కూర్చొని రెండు గంటల పాటు నారాయణపురం విచ్చేసిన నియోజకవర్గ వ్యాప్త ప్రజల సమస్యలను కష్టాలను తెలుసుకొని ఆయా శాఖల అధికారులను విచారించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశిం చినారు. ఈ సందర్భంగా పలువురు మంత్రి పొంగులేటిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కల్లూరు ఎన్ఎస్పి క్రాస్ రోడ్ లోని వీరభద్ర స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపి వీరభద్ర స్వామి అనుగ్రహం కలగాలని మొక్కుకున్నారు రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.కల్లూరు మండలం కొత్త నారాయణపురం గ్రామంలో కిక్కిరెడ్డి ఈశ్వర్ రెడ్డి -పద్మలక్ష్మీ దంపతులు నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబర్‌లో ఖమ్మంలో జరగనున్న రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేద్దాం



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఉచిత, శాస్త్రీయ విద్య సాధన కోసం రాష్ట్ర 23వ మహాసభలకు విద్యార్థుల ందరూ సంఘటితమవ్వాలి అని పి.డి.ఎస్.యు పిలుపునిచ్చింది. పి.డి.ఎస్.యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థి హక్కుల సాధనకు, శాస్త్రీయ విద్యా వ్యవస్థ పరిరక్షణకు, సమాన విద్య కోసం ప్రతి విద్యార్థి, యువకుడు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరగనున్న పి.డి.ఎస్.యు రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలని పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ పిలుపునిచ్చారు.

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కల్లూరు డివిజన్ కమిటీ సమావేశం నీలం రామచంద్రయ్య భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి డివిజన్ అధ్యక్షులు శశికిరణ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న పి.డి.ఎస్.యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ విద్య సమాజ మార్పుకు ప్రధాన ఆయుధమని, అయితే పాలకుల నిర్లక్ష్యంతో విద్యా వ్యవస్థ క్రమంగా పతనం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని ప్రజలు ఆశించారని, కానీ ఆ ఆశలు నెరవేరలేదని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ విద్యా రంగం దిశ తిరగకుండా మరింత దుర్వస్థితికి చేరుకుందని అన్నారు.విద్యా సంస్థల పేరుతో వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యాలు పేద, మధ్యతరగతి విద్యార్థులపై భారం మోపుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రైవేట్ సంస్థలు జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ ఇవ్వకుండా, నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని తెలిపారు. "పేదల రక్తాన్ని డొనేషన్ల రూపంలో పీలుస్తున్నారు" అంటూ మండిపడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ నిధుల విడుదలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దీనివల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులు చదువులు మధ్యలో ఆపవలసి వస్తోందని తెలిపారు. పీజీ మరియు వృత్తి విద్యలో ప్రవేశం పొందిన విద్యార్థులు ఫీజులు చెల్లించలేక సర్టిఫికెట్లు కూడా పొందలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఖమ్మం జిల్లాకు యూనివ ర్సిటీ ఏర్పాటు అనే ప్రజా డిమాండ్‌పై ప్రభుత్వం అసెంబ్లీ లేదా క్యాబినెట్‌లో ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం జిల్లా ప్రజలను అవమానపర చడమేనని పేర్కొన్నారు.

విద్యను హక్కుగా, వ్యాపారం కాకుండా అందరికీ ఉచితంగా అందించే విధానం కోసం పి.డి.ఎస్.యు పోరాటం కొనసాగిస్తోందని, శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ నిర్మాణం, ఉద్యోగ హామీల కోసం సంస్థ నిరంతర ఉద్యమం సాగిస్తోందని తెలిపారు.ఈ నేపథ్యంలో డిసెంబర్ 5, 6, 7 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంగా జరగబోయే పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను విద్యార్థులు, విద్యావంతులు, సామాజికవాదులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు కల్లూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి సిలార్ పాషా, ఉపాధ్యక్షులు నవీన్ కోశాధికారి ఈశ్వర్, నాయకులు నిఖిల్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి**

**అఖిలపక్ష పార్టీల ధర్మం పోరాట దీక్ష**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలో42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో గురువారం బీసీ సంఘం జిల్లా నాయకుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షను చేపట్టారు. ఈ దీక్షా శిబిరానికి అఖిలపక్ష పార్టీలు వివిధ కుల సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ ,ఉద్యోగ భద్రత కు రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య,బి.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్, మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, టి యు జేఏసీ రాష్ట్ర నాయకులు గాజుల యాదగిరి,డి.ఎస్.పి జిల్లా నాయకులు రాకేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్,గంధమల్ల శ్రీనివాస్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ బైపాస్‌లో మద్రాస్ ఫిల్టర్ కాఫీ కేఫ్ ప్రారంభం



**కోదాడ అక్షిత ప్రతినిధి** కోదాడ పట్టణంలో జాతీయ రహదారి హుజూర్నగర్ రోడ్డు ఫ్లై ఓవర్ సమీపంలో బైపాస్ రోడ్డులో నూతనంగా మద్రాస్ ఫిల్టర్ కాఫీ కేఫ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. గురువారం కేఫ్ నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ ఎండి. జాకీర్ షేక్. ఆరిఫ్ షేక్. అసిఫ్ లతో కలిసి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన, రుచికరమైన కాఫీని వినియోగదారులకు అందించి వారి మన్ననలు పొంది వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం కేఫ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, డాక్టర్ రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముతవరపు పాండురంగారావు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, అల్తాఫ్ హుస్సేన్, పైడిమరి సత్తిబాబు, ఓరుగంటి ప్రభాకర్, షేక్ షఫీ, కొండలరావు, చామర్తి బ్రహ్మం కొట్టం శ్రీనివాసరావు బాబా తదితరులు పాల్గొన్నారు.

# వియత్నాంలో ఏఐ శిక్షణ ఇస్తున్న గీతం అధ్యాపకుడు

**వియెన్ డాంగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సుపై రెండు వారాల కార్యశాల నిర్వహణ**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదులోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ అప్పస్వామి వియత్నాంలోని హెూచిమిన్ నగరంలో అంతర్జాతీయ విద్యా శిక్షణ కోసం వెళ్లారు.ఆయన నవంబర్ 10 నుంచి 22 వరకు వియెన్ డాంగ్ కళాశాలలో 'కృత్రిమ మేధస్సు (ఏఐ) బిల్డర్ బ్యూట్ క్యాంప్ చేయడం ద్వారా నేర్చుకోండి,ఆలోచించడం ద్వారా నిర్మించండి'అనే ఆచరణాత్మక కార్యశాలను నిర్వహిస్తున్నారు.రెండు వారాల ఈ వర్క్ షాపులో చురుకైన అభ్యాసం ద్వారా విద్యార్థులను చైతన్యపరచడానికి,ప్రయోగాలు చేయడానికి,ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా సిద్ధాంతాని (థియరీ)కి మించి నేర్చుకోవడానికి ఆయన సాయపడతున్నారు .కోడ్, సృజనాత్మకత ద్వారా తమ ఆలోచనలు ఎలా సజీవంగా వస్తాయో యువకులు గ్రహించినప్పుడు, వారిలో వెలుగును చూడడం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని డాక్టర్ నిరంజన్ అన్నారు.'నిజమైన అభ్యాసం అనేది ఉత్సుకత, ధైర్యంతో కలిసినప్పుడు జరుగుతుంది. ప్రయత్నించడానికి, విఫలమవడానికి,మళ్లీ నేర్చుకోవడానికి ధైర్యాన్ని ఇస్తుంది.వియత్నాంలో నేను చూసిన ఉత్సాహం,వాతావరణం ఆ నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుంది' అని డాక్టర్ నిరంజన్ వ్యాఖ్యానించారు.వియెన్ డాంగ్ కళాశాల ఆతిథ్యం,సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, అర్థవంతమైన మార్పు కోసం, తదుపరి తరం ఏఐ ఆవిష్కర్తలను పెంపొందించడానికి ఎదురు చూస్తున్నట్టు తెలిపారు.దాదాపు 26 ఏళ్ల బోధనానుభవంతో,డాక్టర్ నిరంజన్ గతంలో వియెన్ డాంగ్ కళాశాలలో జావా,ఫ్లట్టర్ లలో ఆచరణాత్మక శిక్షణతో పాటు కృత్రిమ మేధస్సుపై ఆతిథ్య ఉపన్యాసాలు ఇచ్చారు.విద్యా భాగస్వామ్యాలను పెంపొందించడంలో,విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో ఆయన నిరంతర ప్రయత్నాలు వియత్నాం విద్యా వ్యవస్థపై శాశ్వత ప్రభావాన్ని చూపుతాయనడంలో అతిశయోక్తి లేదు.అంతర్జాతీయ స్థాయిలో విద్యా బోధన, ప్రపంచ అభ్యాస కార్యక్రమాలలో డాక్టర్ నిరంజన్ చురుకుగా పాల్గొనడం వల్ల గీతం ఖ్యాతి పెరగడమే కాకుండా, సరిహద్దులకు అతీతంగా ఆవిష్కరణ,సహకార స్ఫూర్తిని కూడా బలోపేతం చేస్తుంది.



# న్యాయవాదులపై దాడులకు నిరసనగా విధులుబహిష్కరణ

**న్యాయవాదులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**బార్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య**



**కోదాడ అక్షిత ప్రతినిధి** న్యాయవాదులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య అన్నారు నిర్మల్ కోర్టులో ఒక కేసులో నిందితులను సరెండర్ చేస్తున్న న్యాయవాది పి.అనిల్ కుమార్ కారుపైన పోలీసులు జరిపిన దాడిని ఖండిస్తూ, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య మాట్లాడుతూ న్యాయవాదులు తమ విధి నిర్వహణలో భాగంగా సరెండర్ చేస్తుంటే, పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని న్యాయవాది అనిల్ కుమార్ ను దుర్భాషాలాడుతూ,కులం ప్రస్తావన తెచ్చి దురుసుగా ప్రవర్తించడం కోర్టు ప్రాంగణంలోనే అతని కారు ను ధ్వంసం చేయడం అత్యంత దారుణమైన చర్య అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులంటే సులకన చేసేలా పోలీసుల వ్యవహారం ఉందన్నారు. పోలీసులు చేసే అనేక చర్యలను ఖండిస్తూ, వారి చర్యలకు వ్యతిరేకంగా, ప్రశ్నిస్తూ పని చేసే న్యాయవాదుల ఆత్మస్థైర్యం దెబ్బతీయడంలో భాగంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు .ఇలాంటి దాడులు న్యాయవాదులపైన జరిగినట్లు కాదని మొత్తం న్యాయవ్యవస్థ, ప్రజాస్వామ్యం పై జరిగే దాడిగా భావించాలని, ఇలాంటి చర్యలను ప్రజలందరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. నిర్మల్ కోర్టులో అడ్వకేట్ కారు పై దాడి చేసి,అతని పట్ల దురుసుగా ప్రవర్తించి,దౌర్జన్యం కు పాల్పడిన పోలీసులపై కేసు నమోదు చేసి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,పి. అనిల్ కుమార్ కుటుంబంకు రక్షణ కల్పించాలని. కేంద్ర ప్రభుత్వం వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను తేవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు నాగుబండి కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు,నయిమ్, హుస్సేన్, నవీన్,చలం,కె.మురళి సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంతరావు, రంజాన్ పాషా,ఈదుల కృష్ణయ్య,యశ్వంత్ రామారావు, ఉదారు శ్రీనివాస్, నాళం రాజన్న, రియాజ్,దొడ్డ శ్రీధర్,తాటి మురళి,గోవర్ధన్,మీరా,బాలయ్య,శరత్,పాషా,శ్రావణ్, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# వరంగల్ బస్టాండులో పడవ ప్రయాణం

### బస్ స్టాండ్ నిర్మాణ స్థలం పడవ ప్రయాణానికి అనుకూలం

### వినూత్న నిరసన తెలిపిన బీజేపీ




**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ తూర్పులో గత పాలకులు ఎన్నికల హామీలు హామీలగే పరిమితం చేస్తూ గత బారాస, ప్రస్తుత కాంగ్రెస్ ప్రజలను మోసం చేశాయని వరంగల్ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాయల మరాఠీ పార్టీలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వరంగల్ బస్టాండ్ పేరుతో నయవంచన చేస్తే.. ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ అసమర్థతతో బస్టాండ్ నిర్మాణానికి నోచుకోవడం లేదని మండిపడ్డారు. చారిత్రక నగరమైన వరంగల్‌కు బస్టాండ్ నిర్మాణానికి ఒక్క అడుగు ముందుకు పడకపోవడం తో వరంగల్ ఆత్మగౌరవ పోరాటం మహా ధర్నా- 2 పేరుతో గురువారం బీజేపీ వరంగల్ బస్టాండ్ ఏర్పాటు ప్రాంతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులకు ఉచిత పడవ ప్రయాణం వినూత్న నిరసన చేపట్టింది.

రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామంటూ ప్రగల్భాలు పలుకుతున్న సర్కారు.కనీసం వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం లేదంటూ మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ మంత్రిగా ఉన్నా.. పట్టించుకోకపోవడం ఆమె అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల ముందు అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోట్ల రూపాయలతో కొత్త బస్టాండ్ నిర్మిస్తామంటూ ఇదిగో.. నమూనా బస్టాండ్ అంటూ మాయ మాటలు చెప్పి ఉన్నదానిని కూల్చాడని మండిపడ్డారు.ఆ తర్వాత కనీసం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదన్నారు. కాకతీయుల ఆర్థిక రాజధానిగా, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న వరంగల్‌కు కనీసం బస్టాండ్ లేకపోవడం ఏంటని పర్యాటకులు ముక్కుమీద వేలు వేసుకుంటున్నారని వాపోయారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హృదయ్, అమృత్, స్మార్ట్ సిటీ వంటి ఎన్నో పథకాలకు భారీగా నిధులు కేటాయించి వరంగల్‌ను



ప్రగతిదారిలో నడిపిస్తుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం ఓరుగల్లు చరిత్రను భ్రష్టు పట్టిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులు ఒక్కఅడుగు ముందుకు పడకపోయినా ఇక్కడి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీలకు ఓట్లు తప్ప వరంగల్ అభివృద్ధిపై కనీస పట్టింపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పేదల భూముల్ని కబ్జా చేయడంలో.. సెటిల్‌మెంట్ పనుల్లో ఆ పార్టీల నేతలు బీజీబిజీగా ఉన్నారని, ఇక వారికి ప్రజా సమస్యలు ఏం పడతాయంటూ ఆరోపించారు. ఓరుగల్లు సమగ్రాభివృద్ధి, అస్థిత్వం, ఆత్మగౌరవం కోసం బీజేపీ పాటు పడుతుందన్నారు. ఓరుగల్లు అభివృద్ధి కోసం ఇక ఉద్యమాన్ని ఉధృతం చేసి ఉమ్మడి జిల్లా మంత్రుల మరియు శాసనసభ్యుల ఇండ్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జలగం రంజిత్ రావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జేల శ్రీరాములు, జిల్లా, మండల పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, కార్యకర్తలు మహిళా మోర్చా నేతలు పాల్గొన్నారు.

# ఎంపీలు రాజీనామా చేస్తేనే 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత లభిస్తుంది

### రామ్ ప్రభు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చర్చి చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు తిరుమలగిరి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమాన్ని. బీసీ జెఎసి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి తో రాష్ట్రంలో ఉన్న ప్రజా సంఘాలతో వివిధ రాజకీయ పార్టీలతో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రం తో చర్చలు జరపి ఒత్తిడి తీసుకు




రావాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో విద్యా, ఉద్యోగ రాజకీయ 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను ప్రవేశపెడితే ఆ బిల్లులను భారతీయ జనతా పార్టీ తో పాటు అన్ని రాజకీయ పార్టీలు కూడా మద్దతు పలకడం జరిగిందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత చెందాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, బిజెపి పార్టీ ఎంపీలు, బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీలు రాజీనామా చేస్తే కేంద్ర ప్రభుత్వంలో అలజడి మొదలు కావడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిసి నాయకులు రాజకీయ పార్టీ నాయకులు కొత్తగట్టు మల్లయ్య, కోమ్మినేని సతీష్ కుమార్, చేను శ్రీనివాస్, మెల్కాపురి శ్రీకాంత్ గౌడ్, గిలకత్తుల రాము గౌడ్, అలకుంట్ల బాలకృష్ణ, వంగరి బ్రహ్మం, చింతకింది సోమనారాయణ, పులిమామిడి సోమయ్య, పసునూరి శ్రీనివాస్, దుస్సా రామ్మూర్తి, కాశీం, చాంద్ పాషా, గంటా సందీప్ ,పులిమాటి వెంకన్న, ముద్దంగుల యాదగిరి, బురుగుల ప్రభాకర్, సోమరాజు, బోనగిరి ముత్తయ్య, సుంకరి కిరణ్, అనగందుల మల్లేష్, వంగరి కిషన్, శ్యామల రమేష్, శీలం ఉపేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆర్థిక,సామాజిక విద్యా,వైద్య అంశాలపై సిపిఎం గ్రామీణ సర్వేలను జయప్రదం చేయండి...

### సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి



**వలిగొండ/ అక్షిత న్యూస్:** సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రజల ఆర్థిక సామాజిక, విద్యా,వైద్య అంశాలపై ఈనెల 13 నుండి 15 వరకు జరుగు గ్రామీణ సర్వేలకు ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు.గురువారం రోజున మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో గ్రామీణ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిపిఎం జిల్లా కమిటీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల యొక్క ఆర్థిక మరియు సామాజిక విద్యా వైద్యం వ్యవసాయం ఉపాధి లాంటి అనేక సమస్యలపై సర్వే నిర్వహించాలని పిలుపునిచ్చిందని గ్రామాల్లో అనేక మంది పేద ప్రజలకు నేటికీ సెంటు భూమిలేదని ప్రభుత్వ విద్య,వైద్యం, ఉపాధి సక్రమంగా అందడం లేదని అనేకమంది అరకొరక జీవితాలతో ఎలాంటి ఆదాయాలు లేక ప్రైవేటు అప్పుల్ని ఆశ్రయించి వాటికి వడ్డీలు చెల్లించలేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామాల్లో వృత్తుల దెబ్బతిని వృత్తిదారులు, రైతులకు గిట్టుబాటు ధరలు లేక పంటలు నష్టపోయి అప్పుల్లో కూరుకుపోయి కూలీలుగా మారుతున్నారన్నారు ఈ సమస్యలన్నిటిపై సిపిఎం సర్వే నిర్వహించి భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొంది స్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మారబోయిన నరసింహ, సహాయ కార్యదర్శి వేముల నాగరాజు, సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి, నాయకులు కొమ్మిడి సత్తిరెడ్డి, వడ్లకొండ శంకరయ్య మారబోయిన ముత్యాలు వడ్డెమాన్ రవి,దయ్యాల నరసింహ, మేకల జహంగీర్, వడ్డేమాన్ బాలయ్య, వరికుప్పల చిరంజీవి, అంజయ్య,దశరథ, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# బాలల అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు

### ప్రధానోపాధ్యాయులు మనీష్ కుమార్...



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:** జవహార్ లల్ నెహ్రు పుట్టినరోజును భారతదేశం బాలల దినోత్సవంగా జరుపుకుంటున్న బాలలందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నర్మెట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనిష్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత తొలి ప్రధాని గా ఎక్కువ కాలం ప్రధానిగా ఉన్న వ్యక్తి బ్రిటిష్ వారితో పోరాడిన వ్యక్తి చాచానెహ్రూ, నెహ్రూ 1889 నవంబర్ 14న జన్మించారు. నెహ్రూ కు పిల్లలు అన్న గులాబీలు అన్న చాలా ఇష్టం పిల్లలను ఎక్కడ చూసినా దగ్గరికి తీసుకొని ఉత్సవం నింపే మాటలు చెప్పేవారు. తన కూతురైన ఇందిరాకు ఉత్తరాల ద్వారా ఎన్నో మంచి విషయాలు తెలిపారని ఆ మంచి విషయాలు పిల్లలకు మనోధైర్యాన్ని నింపే మాటలు ఉత్సవాన్ని నింపే మాటలు అలాంటి మాటలు వారు ఎదుగుదలకు తోడ్పడుతాయి. ప్రపంచ బాలల దినోత్సవం నవంబర్ 20 నా జరుపుకుంటారు. నెహ్రూ 1964లో చనిపోయిన తర్వాత భారతదేశ తొలి ప్రధాని అయినా నెహ్రూ గుర్తించి తన పుట్టినరోజును బాలల దినోత్సవం గా జరుపుకోవాలని నిర్ణయించారు. అప్పటి నుండి ఇప్పటివరకు నవంబర్ 14 బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నాము.6 నుండి 14 సంవత్సరాల లోపు బాల బాలికలు అందరు కూడా బడిలో ఉండాలి వారి హక్కులను వారి స్వేచ్ఛను కాపాడే బాధ్యత మనందరిది నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పిల్లలను కాపాడుకునే బాధ్యత మన అందరికీ పైన ఉన్నదని తెలిపారు.

# విద్యార్థులను అభినందించిన హెచ్ఎం వీరస్వామి



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 12 తేదీ బుధవారం రోజున ఉమ్మడి మెదక్ జిల్లా యోగాసన అండర్ 14,అండర్ 17 బాల బాలికలకు సంబంధించి సెలక్షన్స్, జడ్పిహెచ్ఎస్ నారాయణ రావుపేట, సిద్దిపేట జిల్లాలో నిర్వహించడం జరిగింది. ఈ కాంపిటీషన్లో చేర్యాల మండలంలోని జడ్పిహెచ్ఎస్ ఆకునూరు పాఠశాల బాలికలు పాల్గొని, ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలను సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికె_నారు. 1,ఆర్టిస్ట్ యోగ పేరు అండర్ 17 బాలికల విభాగంలో పి .అవంతిక ఎన్. సాత్విక, 2,రిథమిక యోగ పేరు అండర్ 17 బాలికల విభాగంలో పి .అవంతిక ,ఎన్ .సాత్విక, 3,ట్రెడిషనల్ యోగ పేరు అండర్ 14 బాలికల విభాగంలో పి. వైష్ణవి బంగారు పథకాలను సాధించారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 15,16,17 తేదీలలో కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను మరియు పిఈటి ఎం. కవిత ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరస్వామి, ఏఏపిసి చైర్మన్ సైదా బేగం మరియు ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# విచ్చలవిడిగా బెల్టు షాపులకు మద్యం సరఫరా..

**సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటాలు**

**జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు**



**ఆత్మకూర్(ఎం)/అక్షిత న్యూస్:** ఆత్మకూర్ ర్ మండల పరిధిలో లెక్కకు మించి బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం.. ఆడుతూ సమయపాలన పాటించకుండా మద్యం వ్యాపారులు,బెల్టు షాపు యజమానులు.. ప్రతి ఊర్లో ఐదు ఆరుకు మించి బెల్టు షాపులు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు అన్నారు. మద్యం దుకాణాల విషయంలో ఆలేరు నియోజకవర్గాన్ని మరో మునుగోడుని చేయాలని ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ని విజ్ఞప్తి చేశారు,మునుగోడు నియోజకవర్గంలో శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మహిళ సోదరీమణుల కోసం సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని వారికి ధన్యవాదాలు తెలిపారు, మద్యం దుకాణాలు సాయంత్రం వేళలో మాత్రమే తీయాలని మద్యం దుకాణదారులకు ఖరాఖండిగా చెప్పిన ఏకైక నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు,ఉదయం నుంచి తాగే అలవాటు వున్న వారు మీరు తీసుకొనే నిర్ణయం వలన ఎన్నో పచ్చని కాపురాలు అప్పుల పాలు కాకుండా కొన్ని కుటుంబాలను మద్యం దుకాణాల కట్టడి వల్ల..కొంతైనా మార్పు జరిగితే ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అని మహిళా లోకం మీకు రుణపడి ఉంటారని,అలాగే మద్యం దుకాణాలు ఊరి బయట పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు...

# సొంతింటి కల సాకారం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి :** ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద మంజూరైన లబ్ధిదారు మల్లమ్మ కొత్త ఇంటి గృహప్రవేశం కార్యక్రమం ఈరోజు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే గౌరవనీయులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం నిర్వహించి, వేపూరి కవిత కుటుంబాన్ని ఆశీర్వదించి, నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజా ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న సంకల్పంతో కృషి చేస్తోందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది నిరాశ్రయ కుటుంబాలకు సురక్షిత గృహాలు లభిస్తున్నాయన్నారు. ఇల్లు కేవలం గోడలు, పైకప్పు మాత్రమే కాదు, అది ఒక కుటుంబానికి గౌరవం, భద్రత, స్వాభిమానం కూడా అని ఆయన అన్నారు .ప్రతి అర్హుడికి సొంతింటి కల నిజం చేయడమే తమ లక్ష్యం," అని ఆయన తెలిపారు. "మహబూబ్ నగర్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా సుస్థిర అడుగులు వేస్తోందని. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, , రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను విస్తృతంగా కల్పిస్తూ సమగ్ర అభివృద్ధి చేస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు. అనంతరం వేపూరి కవిత కుటుంబం ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం జరుపుకోవడం పట్ల గ్రామ ప్రజల సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, వేముల కృష్ణయ్య, టంకర కృష్ణయ్య యాదవ్, నవనీత, యాదిరెడ్డి, రామకృష్ణ, సత్తిరెడ్డి, స్వరూప రెడ్డి, అంజిలయ్య, వాసు, మాసయ్య తహసీల్దార్ కిష్టానాయక్, ఎంపిడిఓ యశోద, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు నాకాబందీ

**అక్రమ రవాణాకు అడ్డుకట్ట**

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దులోని కృష్ణ బోర్డర్ చెక్‌పోస్ట్ వద్ద జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నాకాబందీ చేపట్టబడింది.ఈ తనిఖీలలో ఇద్దరు డీఎస్పీలు, ఇద్దరు సీఐలు,8 మంది ఎస్సైలు,మొత్తం 65 మంది పోలీసు అధికారులు, సిబ్బంది,పోలీసు జాగిలాలతో బుధవారం రాత్రి 10:00 గంటల నుండి అర్ధరాత్రి 3:30 గంటల వరకు కొనసాగిన తనిఖీల్లో 367 వాహనాలు తనిఖీ చేసి పరిశీలించడం జరిగింది.ఈ తనిఖీలలో భాగంగా పోలీసులు రెండు వరి ధాన్యంతో వస్తున్న లారీలు, ఒక ఇసుక లారీ, 200 లీటర్ల డీజిల్ ను పట్టుకొని స్వాధీనం చేసుకొని వారి పై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ఇతర రాష్ట్రాల సరిహద్దులు కలిగి ఉండడం వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు వచ్చే నిషేధించబడిన డ్రగ్స్, గంజాయి, గుట్కా,ఇసుక, అక్రమ మద్యం,ఇతర మాదక ద్రవ్యాలు పిడిఎస్ రైస్ వంటి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఏవైనా వస్తువుల అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక తనిఖీలు చేసినట్లు ఎస్పీ తెలియజేశారు.రాత్రి వేళల్లో అక్రమ వ్యాపారాలు, చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు మరియు దొంగతనాల నివారణకు, నిరంతరం తనిఖీలు కొనసాగిస్తున్నాము అని తెలిపారు. ఎవరు అక్రమ రవాణా లేదా చట్టానికి విరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు. సరిహద్దు ప్రాంతాల్లో పహారా బలోపేతం చేయాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు.ఈ తనిఖీల్లో అదనపు ఎస్పి ఎండీ రియాజ్ హూల్ హక్, డిఎస్పీలు నల్లపు లింగయ్య,మహేష్,సీఐ లు రామ్ లాల్,రాజేందర్ రెడ్డి,ఎస్సై లు, పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

# వెంకటరత్నం మరణం సిపిఎం తీరని లోటు

**సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు**



**అక్షిత న్యూస్ మునగాల** మునగాల సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రాంపంగు వెంకటరత్నం మరణం సిపిఎం పార్టీకే తీరనిలోటు అ ని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు గురువారం నేలమర్రి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ రాంపంగు వెంకటరత్నం (80) వీరికి ఇద్దరు పిల్లలు, భార్య ఉన్నారువెంకటరత్నం దేహం పైన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ఎర్రజెండాను కప్పి వారికి విప్లవ జోహార్లు అర్పిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటరత్నం అక్షరాలు రాకున్నా తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం,ఎర్రజెండా నాయకత్వాన అనేక ప్రజా పోరాటాలలో పేద పక్షాన ప్రజలకు అండా నిలిచి కష్టజీవుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా పార్టీ మార్గమని కడవరకు కమ్యూనిస్టు గానే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వ వారసులు అనేక పోరాటాల్లో ముందుండి నడిచిన వ్యక్తి వెంకటరత్నం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు బట్టుపల్లి ఉపేందర్, మండవ వెంకటాద్రి, ఎం గోపయ్య, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు బి రాంబాబు, వ్యకాస జిల్లా నాయకులు బి రామ్ చరణ్,సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు బట్టుపల్లి సుందరయ్య, బి సుధాకర్,కె కోటయ్య, బి మాధవి, మదార్ సికిందర్, మల్సూర్, బి నరేష్, రాములు, వెంకటేశ్వర్లు, ఎస్.కె నబి, తదితరులు పాల్గొన్నారు.